



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
అక్టోబరు 19, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 6 | వెల 4/-




## ఓట్ల కోసమే కేసీఆర్ తాయిలాలు: ఈటల రాజేందర్

## ప్రజాధారణ చూస్తుంటే బీజేపీ గెలుపు ఖాయం..

పార్టీలోకి ఆహ్వానిస్తున్న దుబ్బాక ఎమ్మెల్యే రఘు నందన్ రావ్





## మేం కామ్రేడ్లకు వ్యతిరేకం కాదు: సంజయ్

### రైల్వే ప్రాజెక్టులపై కేసీఆర్ సర్కారు నిర్లక్ష్యం

### లేఖలు రాసినా స్పందన లేదు: కిషన్‌రెడ్డి

యాచారం/న్యూఢిల్లీ/మర్రిగూడ, అక్టోబరు 18: నియంత పోకడలు సాగిస్తున్న టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీరు నచ్చక బీజేపీలో చేరడానికి పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు సిద్ధంగా ఉన్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తెలిపారు. కొంత మంది టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కమలం గూటికి వచ్చేందుకు రాయబారాలు నడుపుతున్నారని వెల్లడించారు. పార్టీలో చేరేవారి పూర్తి వివరాలను పరిశీలించి అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. మంగళవారం మునుగోడు వెళుతున్న బండి సంజయ్ రంగారెడ్డి జిల్లా యాచారం మండల కేంద్రంలోని బీజేపీ రాష్ట్ర దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు బాషా ఇంట్లో మీడియాతో మాట్లాడారు. పార్టీ, ప్రజల కోసం అంకితభావంతో పనిచేసే వారిని మాత్రమే చేర్చుకుంటామని.. భూ బకాసురులు, ప్రజల కోసం పనిచేసే నిబద్ధత లేని వారిని పార్టీలోకి రానిచ్చేది లేదని తేల్చిచెప్పారు. సీఎం కేసీఆర్‌కు మునుగోడు ఉప ఎన్నిక గుణపాఠం అవుతుందని అన్నారు. మునుగోడు ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా మంగళవారం నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలంలోని పలు గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మర్రిగూడలో ఆయన మాట్లాడారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రజల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తే.. కేసీఆర్ ఏ ఒక్క రోజు కూడా సమయం ఇవ్వలేదన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆయన పదవికి రాజీనామా చేశారని.. దీంతో ఉప ఎన్నికలో ఓడిపోతాననే భయంతో కేసీఆర్ మునుగోడుకు నిధులు ఇస్తున్నారని చెప్పారు. కమ్యూనిస్టులకు తాము వ్యతిరేకం కాదని, కమ్యూనిస్టుల సిద్ధాంతాలు, బీజేపీ సిద్ధాంతాలు ఒకేలా ఉంటాయన్నారు. వారంటే తమకు అభిమానమని సంజయ్ చెప్పారు.



## ఆలోచించే సమర్పించారా?

### గుజరాత్ అఫిడవిట్‌పై సుప్రీం ఆక్షేపణ

న్యూఢిల్లీ, అక్టోబరు 18: బిల్కిస్ బానో అత్యాచారం కేసులో ముద్దాయిల విడుదలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టు నవంబరు 29న విచారణ జరపనుంది. గుజరాత్ ప్రభుత్వం సమర్పించిన కౌంటర్ అఫిడవిట్‌ను మంగళవారం జస్టిస్ అజయ్ రస్తోగి, జస్టిస్ సి.టి.రవికుమార్‌ల ధర్మాసనం పరిశీలించింది. దీనిపై స్పందించేందుకు సమ యం కావాలని పిటిషనర్ల తరఫున న్యాయ వాది కపిల్ సిబల్ కోరడంతో విచారణను నవంబరు 29కు వాయిదా వేసింది. ఈ అఫిడవిట్‌పై ధర్మాసనం ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. చాలా ఎక్కువ పేజీలతో భారీ (బల్క్)గా ఉందని వ్యాఖ్యానించింది. ఇందులో కోర్టులు ఇచ్చిన పాత తీర్పులను ఉటంకిం చడం తప్ప, వాస్తవాలను వివరించే స్టేట్‌మె ంట్లు కనిపించడం లేదని తెలిపింది. జస్టిస్ రస్తోగి మాట్లాడుతూ "కౌంటర్ అఫిడవిట్‌లో తీర్పులను వరుసపెట్టి ప్రస్తావించడం ఇంతవరకు చూడలేదు. వాస్తవాల స్టేట్‌మెం ట్లు ఎక్కడ? ఏమైనా ఆలోచన చేసే దీన్ని సమర్పించారా?" అని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను ఉద్దేశించి ప్రశ్నించారు.

# నాలుగేండ్లు యాడబోతివి రాజా!

ఎమ్మెల్యేగా ఉండీ చేసిందేంది?

నమ్మకస్తులు, ద్రోహుల మధ్య పోటీ

మోసపోతే మళ్లీ గోసపడుతం

బీజేపీకి ఓటేస్తే మోటర్లకు మీటర్లే

కారును గెలిపిస్తే అభివృద్ధికి మాది జిమ్మేదారి: మంత్రి హరీశ్‌రావు

మునుగోడులో కూసుకుంట్లను గెలిపించాలని ప్రజలకు పిలుపు



యాదాద్రి: నాలుగేండ్లపాటు గెలిచి నియోజకవర్గం అభివృద్ధిని పట్టించుకోని రాజగోపాల్‌రెడ్డి.. ఇప్పుడు మళ్లీ గెలిపించాలని కోరడం హాస్యాస్పదంగా ఉన్నదని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. మునుగోడు ఉపఎన్నిక నమ్మకస్తులు, నమ్మకద్రోహుల మధ్య జరుగుతున్నదని తెలిపారు. 'రాజగోపాల్‌రెడ్డి ధ్యాసంతా కాంట్రాక్టులు, పైసలపైనే.. నాలుగేండ్లలో ఆయన మునుగోడుకు చేసిందేంది? ఒక్క డబుల్ బెడ్‌రూం ఇల్లు కూడా ఎందుకు కట్టించలేకపోయారు? ప్రజలకు ఈ నాలుగేండ్లలో రాజగోపాల్‌రెడ్డి ఏం చేసిండు?' అని హరీశ్‌రావు ప్రశ్నించారు. బీజేపీ మాటలు నమ్మి మోసపోతే గోసపడుతామని చెప్పారు. బీజేపీకి ఓటేస్తే బాయికాడ మోటర్లకు మీటర్లు పెట్టుడు ఖాయమని.. కరెంట్ మీటర్లు కావాలో, ఉచిత కరెంటు కావాలో రైతులు ఆలోచించుకోవాలన్నారు. గెలిపిస్తే 3000 పింఛన్ అంటూ బీజేపీ నాయకులు ఝూటా మాటలు మాట్లాడుతున్నారని, నమ్మి ఓటేస్తే గ్యాస్ ధరను రూ.1500కు పెంచుతారని చెప్పారు. ఉద్యోగాలు ఇవ్వని కేంద్ర మంత్రులు ప్రచారానికి వస్తే ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. మునుగోడులో బీజేపీని పాతాళంలోకి పాతిపెట్టాలని ఓటర్లను కోరారు. మంగళవారం నల్లగొండ జిల్లాలోని మర్రిగూడెంలో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకంట్ల ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్‌తోపాటు సీపీఎం, సీపీఐ శ్రేణులు ఆయనకు ఘనస్వాగతం పలికాయి. ఈ సందర్భంగా జరిగిన ప్రచార ర్యాలీలో హరీశ్‌రావు చేసిన ప్రసంగం, ఆయన మాటల్లోనే..

### 8 ఏండ్లలో ఒక్క మంచి పథకమూ లేదు..

గడిచిన 8 ఏండ్లలో కేంద్రంలో ఒక్క మంచి పథకం కూడా తీసుకురాలేదు. బీజేపోళ్లకు చెప్పుకోవడానికి ఏమీలేకనే, ఎప్పుడూ సీఎం కేసీఆర్‌పై పడి ఏడుస్తున్నరు. బీజేపీ ఏటా రెండు కోట్ల ఉద్యోగాలిస్తమని గొప్పలు చెప్పింది. ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకపోగా.. ఉన్నవి ఊడబీకింది. కేంద్రంలో 15 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నా నింపుతలేదు. తెలంగాణలో ఇప్పటికే కేసీఆర్ రెండు లక్షల ఉద్యోగాలిచ్చారు. బీజేపీ ప్రభుత్వం రైతులకు నల్లచట్టాలు తెచ్చి పంటలకు మద్దతు ధర లేకుండా చేసింది. కరెంట్ చట్టాలు తెచ్చింది. బీజేపోళ్లు డబ్బులనే నమ్ముకున్నరు. 18వేల కాంట్రాక్టుల్లో కొంత డబ్బులు పంచి గెలువాలని కుట్ర చేస్తున్నరు. బీజేపీ డబ్బులను నమ్ముకుంటే.. మేము ప్రజలను నమ్ముకున్నం. సంక్షేమ పథకాలను వివరిస్తున్నం. బీజేపీ ఝూటా పార్టీ. ఆ నాయకుల మాటలు నమ్మొద్దు.

### ఉచిత కరెంటా? కరెంటు మీటర్లా?

బాయికాడ మోటర్లకు మీటర్లు పెడితే ఏమవుతుందని రాజగోపాల్‌రెడ్డి అంటున్నారు. పొరపాటును బీజేపీని గెలిపిస్తే.. మీటర్లను ప్రజలు ఆమోదిస్తున్నారని గొప్పలు చెప్పుకొంటరు. తప్పకుండా మీటర్లు పెట్టేదాకా వదిలిపెట్టరు. గొంతులో ప్రాణం ఉన్నంత వరకు మోటర్లకు మీటర్లు పెట్టేది లేదని సీఎం కేసీఆర్ చెప్పారు. రాష్ట్రానికి రావాల్సిన 30వేల కోట్ల నిధులు

(మిగతా 6వ పేజీలో)




మునుగోడు ఉప ఎన్నికపై మరిన్ని వార్తలు 4,5 పేజీల్లో

# డబ్బులు, మద్యం పంచబోమని.. గుట్టలో ప్రమాణం చేద్దాం

### బీజేపీ, టీఆర్ఎస్ అభ్యర్థులకు రేవంత్‌రెడ్డి సవాల్

### రాష్ట్రాన్ని తాగుబోతుల అడ్డాగా మార్చారని ఆగ్రహం

### మద్యం ఆదాయాన్ని రూ.36 వేలకోట్లకు పెంచారని మండిపాటు



యాదాద్రి : "మునుగోడు ఉప ఎన్నికల్లో డబ్బులు, మద్యం పంచకుండా ఓట్లు వేయించుకుంటామని యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి వద్ద ప్రమాణం చేద్దాం" అంటూ బీజేపీ, టీఆర్ఎస్ అభ్యర్థులకు టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. మంగళవారం యాదాద్రి–భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని లక్కారం, తంగడపల్లి, దండు మల్కాపూర్ గ్రామాల్లో ఆయన రోడ్–షో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపీ, టీఆర్ఎస్ అభ్యర్థులు దమ్ముంటే తమ సవాల్‌ను స్వీకరించాలన్నారు. బంగారు తెలంగాణ చేస్తానన్న సీఎం కేసీఆర్.. రాష్ట్రాన్ని తాగుబోతుల అడ్డాగా మార్చారని విమర్శించారు. "ఉద్యోగాలు, సాగునీటి ప్రాజెక్టు, ప్రజల ఆర్థిక వ్యవస్థ బాగుపడాలని కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను, తాగుబోతుల అడ్డాగా మార్చారు. మద్యంపై రాష్ట్రానికి 2014లో రూ.10వేల కోట్లుగా ఉన్న ఆదాయాన్ని ఎనిమిదిన్నరేళ్లలో రూ.36వేల కోట్లకు చేర్చారు. ఊరూరా బెల్టు షాపులను పెట్టి.. పేదలు, ఆడబిడ్డల రెక్కల కష్టమంతా కూడా మద్యం దుకాణాలకు చేరేలా చేశారు. 14 ఏళ్ల పిల్లలు కూడా మద్యం తాగి, గోడలు పట్టుకుని నడిచే పరిస్థితి నెలకొంది. 1,200 మంది అమరుల త్యాగంతో సాధించుకున్న తెలంగాణలో, వారి ఆకాంక్షలకు విరుద్ధంగా పాలన కొనసాగుతోంది" అంటూ కేసీఆర్ సర్కారుపై మండిపడ్డారు. రాష్ట్రంలో రెండు కోట్ల మంది మహిళలు ఉంటే.. కేసీఆర్ కేబినెట్‌లో వారికి తగిన స్థానం లేదన్నారు. "మహిళా సంఘాలకు పావలా వడ్డీ రుణాల మంజూరును ప్రభుత్వం ఏనాడో మరిచిపోయింది. రైతులను రుణమాఫీ పేరుతో మోసం చేశారు. ఈ ఎన్నికలు స్వార్థం కోసం అమ్ముడుపోతే వచ్చాయి. టీఆర్ఎస్, బీజేపీలు ఏ రోజూ ప్రజాసమస్యలపై మునుగోడుకు రాలేదు. ఒక్క ఆడబిడ్డను ఓడించేందుకు ఢిల్లీ నుంచి మోదీ, అమిత్‌షా వస్తున్నారు. ధరలు పెంచి, సామాన్యుల నడ్డి విరుస్తూ.. నేతన్నలపై జీఎస్టీ వేసిన మోదీకి మానవత్వం ఉందా?" అని నిలదీశారు. రాచకొండ ప్రాంతంలోని గిరిజన భూములను లాక్కుని, తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని కేసీఆర్ సర్కారుపై విమర్శలు గుప్పించారు. లక్కారం చెరువు నిండిపోయి, గ్రామంలోకి.. ఇళ్లలోకి నీరు వస్తున్నా కాల్వలు ఏర్పాటుచేసే సోయికూడా లేదని విమర్శించారు. మునుగోడు అభివృద్ధిపై ఎక్కడైనా సరే.. సవాల్‌కు సిద్ధమని, ఈ ప్రాంత సమస్యలపై ఎవరికెంత అవగాహన ఉందో తేల్చుకుందామన్నారు. మునుగోడు నియోజకవర్గంలో 12సార్లు జరిగిన ఎన్నికల్లో ఒక్కసారిగా కూడా మహిళా అభ్యర్థి గెలువలేదని, ఈసారి పాల్వా యి స్రవంతికి మద్దతు తెలపాలని ఆయన పిలుపునిచ్చారు.


విజయదశమి శుభాకాంక్షలతో...

నిజాలను నిర్భయంగా చెప్పేందుకు... అవినీతి, అక్రమాల గుట్టు విప్పేందుకు... ప్రజా సమస్యల పరిష్కారానిపై, రాజకీయ నాయకులు తెర వెనుక బాగోతాలను తేట తెల్లం చేసేందుకు... మీ ముందుకు వస్తున్న

వార్త మిర్రర్ న్యూస్ ఛానల్

ఆదరించండి... ఆశీర్వదించండి

ఉప్పల వెంకటేష్, నెట్ వర్క్ ఇంచార్జీ

9199 49222450

# ఏబీవీపీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు

### కార్యవర్గ సభ్యులు గోరటి భరత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లండన్ మల్లేష్

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 18 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు అమనగల్లు పట్టణంలోని అన్ని కళాశాలలో ఏబీవీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో విద్యార్థులు అందరూ కూడా చాలా ఆసక్తితో సభ్యత్వంలో బాగమవ్వడం జరిగింది ఈ సందర్భంగా నగర కార్యదర్శి గోరటి భరత్ మాట్లాడుతూ ఏబీవీపీ అనే సంస్థ 75 సంవత్సరాలుగా విద్యారంగ సమస్యలపై అనేక పోరాటాలు చేస్తూ ఒక పెద్ద విద్యార్థి సంస్థగా నిలిచింది, విద్యార్థులను దేశభక్తులుగా జాతీయవాధులుగా తీర్చిదిద్దే విధంగా ఏబీవీపీ పనిచేస్తుంది అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లండం మల్లేష్,ఏబీవీపీ నాయకులు కోట్రా సురేష్,మొక్తల సాయి, శివ గౌడ్, అంజి, సురేష్ నాయక్, సుమన్, మల్లేష్, తరుణ్, నరేందర్, శివ, మనోజ్, తదితరులు పాల్గొన్నారు



# పోచమ్మ దేవాలయానికి 1,50,000 చెక్కును అందజేసిన ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ రాఘవేందర్‌రెడ్డి

### ఎగ్జిక్యూటివ్ మేంబర్ వరప్రసాద్ రెడ్డి



వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 18 : నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం రాగాయి పల్లి గ్రామంలో పోచమ్మ టెంపుల్ కి ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి 1,50,000 చెక్కుని అందజేయమని ఐక్యత ఫౌండేషన్ సభ్యుడు ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్ రెడ్డికి చెప్పడంతో వారు నిర్వహిస్తున్న కార్యక్రమాలు రాగాయి పల్లి లో పోచమ్మ టెంపుల్ కి 1,50,000 అందజేశారు వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ దైవ భక్తి తోనే ముక్తి లభిస్తుంది పోశమ్మ ఆలయ నిర్మాణానికి ఐక్యతా ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఒక లక్ష రూపాయల విరాళం అందజేత దైవ భక్తి తోనే ముక్తి లభిస్తుందని ఐక్యతా పౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద రెడ్డి అన్నారు. వెల్దండ మండల పరిధిలోని రాఘాయిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోశమ్మ ఆలయ నిర్మాణానికి గత నెలలో ఐక్యతా ఫౌండేషన్ ఛైర్మన్ ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి రెండు లక్షల యాభై వేల రూపాయల విరాళం అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఇచ్చిన హామీ మేరకు మంగళవారం ఆలయ నిర్వాహకులకు గ్రామ సర్పంచ్ అచ్చాలు రాములు యాదవ్ ఎంపీటీసీ సభ్యులు మోతీలాల్ నాయక్ తొకలిసి ఐక్యతా పౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద రెడ్డి ఫౌండేషన్ ఛైర్మన్ ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అందజేసిన ఒక లక్ష రూపాయల విరాళాన్ని అందించారు ఈ సందర్భంగా వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేసి భక్తులకు అందుబాటులో కి తీసుకురావాల్సిందిగా తెలిపారు కార్యక్రమంలో గ్రామస్థులు బాల్ రెడ్డి.మాజీ సర్పంచ రామచంద్రయ్య.కొండలు యాదవ్. నర్సింహా,నర్సింహా యాదవ్ మహేష్ వెంకటయ్యతో పాటు తదితరులు ఉన్నారు

## పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఆమనగల్ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి

### బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన నాలాపురం శ్రీనివాసరెడ్డి

తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 18 : తలకొండపల్లి మండలం రంగారెడ్డి జిల్లా చుక్కపూర్ గ్రామ గ్రామపంచాయతీ ఎడవెల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నిన్న సాయంత్రం పుట్ట రాములమ్మ మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి కుటుంబానికి 5000 వెల రూపాయలు ఆర్థిక సాయం అంద చేసిన ఆమనగల్ మార్కెట్ ఛైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు లక్నమోని మల్లేష్ , చుక్కాపూర్ రైతు కమిటీ అధ్యక్షుడులు గుమకొండ మల్ రెడ్డి , గుద్దేటి కృష్ణయ్య వార్డ్ మెంబర్ బుజ్జయ్య నాయకులు శ్రీధర్ రెడ్డి, విష్ణు, శివుడు, సత్యం, శ్రీకాంత్, రమేష్, పుట్ట రాములు, దితరులు పాల్గొన్నారు



## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్ అందజేస్తున్న సిఎల్ శ్రీనివాస్‌యాదవ్



### టెక్నికల్ రింగ్ బాల్ లో అంగవైకల్యాన్ని లెక్కచేయకుండా తన సత్తా చాటిన అంజలి వైష్ణవి

తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 18 : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జల్ ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం నుండి మంజూరైన స్కూల్ యూనిఫామ్స్,మరియు రెండో విడత పాఠ్యపుస్తకాలను బి. ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సి ఎల్ శ్రీనివాస్ యాదవ్ అందజేయడం జరిగింది తదనంతరం ఇటీవల పెద్దపల్లి జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి టెనికయిల్ (రింగ్ బాల్) పోటీలో అంగ వైకల్యాని జయించి గెలుపొందిన అంజలి,మరియు వైష్ణవిని బి.అర్ .ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సి ఎల్ శ్రీనివాస్ యాదవ్ ఘనంగా సన్మానించడం జరిగింది ఇ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మూజీబూర్ రహేమాన్,ఉప్ప సర్పంచ్ అజిజ్,కార్యదర్శి శరత్,పాఠశాల.ప్రధానోపాధ్యాయులు జగదీశ్, శేఖర్, పి ఈ టి పరమేష్, వార్డు సభ్యుడు శ్రీను,విజయ్ కుమార్,యాదయ్య,పెంటయ్య గౌడ్,నాయకులు అభిలాశ్ గౌడ్, రాజు, శేఖర్, పరంధాములు, రవిబాల్.రాజ్, సుల్తాన్, సాయి, కారోబార్ రవి,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## కోరుట్లలో ఘనంగా డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పుట్టినరోజు వేడుకలు

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 18 : టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పుట్టినరోజు సందర్భంగా కోరుట్ల పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో పేదవారికి పండ్లు పంపిణీ చేయడం జరిగింది అనంతరం కోరుట్ల ఎమ్మెల్యే,క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా డాక్టర్ సంజయ్, పుట్టినరోజు వేడుకలను కోరుట్ల టిఆర్ఎస్ పార్టీ నాయకులు నిర్వహించరు.ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ ఛైర్పర్సన్ అన్నం లావణ్య అనిల్,వైస్ ఛైర్మన్ గడ్డమీద పవన్,ఎంపీపీ తోట నారాయణ, వైస్ ఎంపీపీ చీటీ స్వరూప వెంకట్రావు,మరియు ఇతర కౌన్సిలర్లు సర్పంచులు ఎంపీటీసీలు కోఆప్షన్ సభ్యులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## భూతగదలతో వృదులపై హత్య యత్నం

### ఒకరికి తలకు తీవ్రగాయం కావడంతో జగిత్యాల హాస్పిటల్ కి తరలింపు



వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 18 : కోరుట్ల పట్టణంలో విలినమైన ఎకిన్ పూర్ గ్రామంలో నివసిస్తున్న కాచ్చు రాజాం (68)కచ్చు బిరమ్మ (60)ఇద్దరు వృద్ధుల పై జగిలం చిన్న భూమయ్య జగిల్లం భాస్కర్ జగిలం కర్ణాకర్ లు దాడి చేశారు.కచ్చు రాజాం భూమి ఎకిన్పూర్ గ్రామంలో ని రోడ్డు కు అనుకోని హనుమను గుడికి ఎదురుగా 13.5 గుంటల భూమి ఉంది.అందులో నుండి 9 గుంటల భూమిని అదే గ్రామానికి చెందిన ఉరుమాండ్ల శ్రీనివాస్ కు అమ్మగా ఉరుమాండ్ల శ్రీనివాస్ అదే గ్రామానికి చెందిన చిన్న భూమయ్య కు అమ్మిడు అయితే మిగితా భూమి 4.5 గుంటల భూమికి కొలత చేసి హద్దులు పెట్టుకున్టు ఉండగా జగిలిం చిన్న భూమయ్య మరియు వారి కుమారులు జగిలం భాస్కర్ జగిల కర్నాకర్లు ఇద్దరి వృద్దులపై దాడి చేశారు.



## జోరుగా 98 వ బూత్ లో బిజెపి జిల్లా నాయకుల ప్రచారం

రంగారెడ్డి జిల్లా. హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 18 : మునుగోడు నియోజకవర్గంలోని సంసాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఈరోజు జిల్లా కార్యదర్శి సురపల్లి శివాజీ ఆధ్వర్యంలో 98వ బూత్ లో జోరుగా ప్రచారం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటింటికి తిరిగి కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను అర్థం అయ్యేలా ప్రజలకు చెప్తూ బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బిజెపి గెలిస్తే మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే అభివృద్ధి పథకాలు మునుగోడు నియోజకవర్గం దక్కుతావని టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే మన నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడుతుంది అన్నారు. బిజెపి నాయకులు సురపల్లి జవహర్ కార్యకర్తలు పాల్గొన్నారు

## మైనర్ బాలికపై అత్యాచారయత్నం

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల.18 : రుద్రంగి మండలం మానాల గ్రామనికి చెందిన sk. ఖలీమ్ అనే యువకుడు అదే గ్రామానికి చెందిన 10 సంవత్సరాల బాలికపై అత్యాచారయత్నానికి పాల్పడగా బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రభాకర్ తెలిపారు.ఆయన విలేకరులతో మాట్లాడుతూ బాలిక రోజులాగే పాఠశాలకు వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా బాలికతో పాటు మరో ఇద్దరు చిన్నారులకు మాయ మాటలు చెప్పి బైక్ పై ఎక్కించుకొని ఇంటికి తీసుకువెళ్తానని చెప్పి సమీపంలోని చెట్ల పొదల్లోకి తీసుకువెళ్లి అత్యాచారయత్నానికి పాల్పడగా బాలికతో పాటు ఇద్దరు చిన్నారులు ఏడువడంతో ఖలీమ్ అక్కడి నుండి పారిపోయాడు.చిన్నారులు విషయం ఇంట్లో తల్లికి చెప్పడంతో తల్లి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా నిదితునిపై ఫోక్సో మరియు ఎస్సి,ఎస్టీ ఆక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.బాలికను వైద్యంకోసం హాస్పిటల్ కి తరలించినట్లు,నిందితున్ని రిమాండ్ కు పంపిస్తామని ఎస్ఐ ప్రభాకర్,తెలిపారు



## వృద్ధురాలి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి

వార్త మిర్రర్ జడ్చర్ల :రాజాపూర్ మండలకేంద్రానికి చెందిన బాలనగమ్మ(70) మృతికి సంతాపం తెలిపి, వారి కుటుంబ సభ్యులకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈకార్యక్రమంలో సర్పంచుల సంఘం మండలాధ్యక్షులు కప్పెరి బచ్చిరెడ్డి, రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షులు హన్మగళ్ల నర్సింహులు, బి.ఆర్.ఎస నాయకులు ఇస్తారయ్య, అల్లె తిరుపతయ్య, విజయ్ కుమార్, సున్నపు శ్రీనివాస్, పల్లె తిరుపతయ్య, నజీమ్ బేగ్, పాల్కొండ నవీన్ తదితరులు ఉన్నారు.




## తుమ్మాలూర్ ముద్దు బిడ్డ మద్ది సురేఖ కరుణాకర్‌రెడ్డి దంపతులకు ప్రెస్టీజియస్ అవార్డ్

రంగారెడ్డి జిల్లా, హస్తినాపురం వార్త మిర్రర్ : తుమ్మాలుర్ సర్పంచ్ మద్ది సురేఖకరుణాకర్ రెడ్డికి పద్మమోహన విశిష్ట దంపతులు అవార్డ్ -2022 ఈవడం జరిగింది. ఇటీవలే రవీంద్రభారతిలో ఘనంగా జరిగిన పద్మమోహనఅవార్డ్-2022 పురస్కరించుకొని తుమ్మాలుర్ సర్పంచ్ మద్ది సురేఖకరుణాకర్ రెడ్డి పద్మమోహన విశిష్ట దంపతులు అవార్డ్ ను తెలంగాణా ప్రభుత్వ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్ వరంగల్ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ తెలంగాణా ప్రభుత్వ సలహాదరుడు వేణుగోపాల్ చారి పద్మమోహన అవార్డ్స్ ఇంచార్జి యాదగిరి గౌడ్ అధ్వర్యంలో హీరో సాయికుమార్ సురేఖ దంపతుల తో కలిసి హీరో సుమన్,తనికెళ్ళ భరణి గారు పద్మమోహన విశిష్ట దంపతులు అవార్డ్ బహుకరిచడం జరిగింది.



## క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న ఐక్యత ఫౌండేష్

### క్రికెట్ సామాగ్రి అందజేస్తున్న ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 18 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం తుర్కలపల్లి గ్రామంలో యువకులకు క్రికెట్ కిట్టు అందజేసిన ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సమకూర్చిన క్రికెట్ కిట్ ను గ్రామ యువకులకు అందజేసిన ఐక్యత ఫౌండేషన్ సభ్యులు ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి యువకులు క్రీడల్లో రాణించాలే ఉద్దేశంతో క్రీడా కారులకు ప్రోత్సహించడం జరుగుతుంది,మానసిక ఉల్లాసాన్ని పొందాలని ప్రోత్సహిస్తూ క్రికెట్ కిట్టును అందజేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి అన్వర్ పాషా, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీపతి రాజు,ఆవ గణేష్, హసన్, తాండ్ర శేఖర్,గ్రామస్తులు సురేశ్, షఫీ,అర్జున్,శేఖర్ రెడ్డి, శ్రీను యాదవ్,పరుశు రాములు,బాలరాజు,రవి,కృష్ణయ్య,రాజు,రమేష్,దేవేందర్, ప్రసాద్,శ్రీధర్,హరికృష్ణ, రవి,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్రంలో ఇంటింటా సంక్షేమం సంక్షేమ పథకాలే టిఆర్ఎస్ ను గెలిపిస్తాయి

### కురుమ యువ చైతన్య జిల్లా ప్రధాన కార్యదర్శి ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ గారి సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమా లే మునుగోడు నియోజకవర్గం లో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపిస్తాయని అన్నారు దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయని ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు మునుగోడు లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని అన్నారు.



## కమలం గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారంలో

### మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ : కొంపల్లి గ్రామం లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కమలం గుర్తుకు ఓటు వెయ్యాలని ఇంటింటికి ప్రచారం లో పాల్గొన్న బూడిద బిక్షమయ్య గౌడ్ గ్రామ ప్రజలతో మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం నిధులే ఎక్కువగా ఉన్నాయని గ్రామాల్లో నిర్వహిస్తున్న పల్లె ప్రకృతి వనాలు వైకుంఠధామాలు కమ్యూనిటీ హాల్లో కేంద్ర ప్రభుత్వ నిధులతోనే నడుస్తున్నాయని తెలిపారు బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రచారంలో పాల్గొన్నారు

## సబ్బండ వర్గాలు బిజెపి వెంటే

### బిజెపి గెలుపుతోనే మునుగోడు అభివృద్ధి చెందుతుంది: బిజెపి నేత నాటి మల్లేష్ గౌడ



యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి గెలిపిస్తేనే మునుగోడు అభివృద్ధి చెందుతుందని అన్నారు టిఆర్ఎస్ పార్టీ డబ్బులకు మద్యానికి మోసపోవద్దని అన్నారు ప్రభుత్వంతో ధర్మ యుద్ధం చేస్తున్న రాజగోపాల్‌ని గెలిపించాల్సిన బాధ్యత మన మునుగోడు ప్రజల పైన ఉందని అన్నారు



## పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఐక్యవేదిక సంఘం అధ్యక్షుడు ఎర్రోళ్ల రాఘవేందర్

కడతాన్ వార్త పేపర్ న్యూస్ అక్టోబర్ 18 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం కడ్తాల్ 2 వ వార్డు సభ్యులు పెరమళ్ళ మల్లయ్య తల్లి పెరమళ్ల పెంటమ్మ మరణించారు వారికి పూలమాల వేసి మల్లయ్యని పరామర్శించి వారికి 3000 రూపాయలు ఆర్థిక సహాయం తెలంగాణ యువజన సంఘాల ఐక్య వేదిక అధ్యక్షులు ఎర్రోళ్ల రాఘవేందర్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో 2 వ వార్డు సభ్యులు రాయికంటి బిక్షపతి నాయకులు గురిగల్ల చంద్రయ్య మోగిల్ల చెన్నయ్య ,సంగి మల్లేష్, ఎర్రోళ్ల మహేష్, యాదయ్య, పోతగల్ల మురళి ,రాజేష్ ,సిద్దిగారి శివ, కాళ్ళ మధు, అంజి గారు, నాయకులు తదితరులు పాల్గొన్నారు



## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన అభిమన్యురెడ్డి

వార్త మిర్రర్ జడ్చర్ల : రాజాపూర్ మండలంలోని రాయపల్లి గ్రామములో నరిగె చెన్నయ్య(75) (మాజీ వార్డు మెంబర్) అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలిసిన TRS పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి గారు సంతాపం తెలిపి, వృద్ధుడి అంత్యక్రియల ఖర్చుల కోసం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగాధర్ గౌడ్, డిప్యూటీ సర్పంచ్ లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ నర్సింలు గౌడ్, మాజీ సర్పంచ్ మనేమ్మ, యువత అధ్యక్షులు పాలెం మహేష్ గౌడ్, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు మాధవరెడ్డి, బుగ్గయ్య, రావుల శేఖర్, నరిగె నర్సింలు, మాజీ డిప్యూటీ సర్పంచ్ పడమటి భీమయ్య, నరిగె జంగయ్య, BRS నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## మునుగోడు ప్రచారానికి బయలుదేరిన ఆమనగల్ బిజెపి కౌన్సిలర్స్

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 18 : రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీ పరిధి మునుగోడు కు బయలుదేరిన ఆమనగల్ బిజెపి కౌన్సిలర్ 14వ వార్డు కౌన్సిలర్ చెన్నకేశవులు. గోరటి నరసింహ కౌన్సిలర్. తదితరులు మునుగోడు బయలుదేరడం జరిగింది



## ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

### జడ్పిటిసి అనురాధ పద్య నాయక్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు పి అర్జున్ రావు

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 18 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మండలం లోని కొనాపూర్ గ్రామానికి చెందిన మనమ్మ కి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో మంజూరు అయిన 60 వేల రూపాయల చెక్కును జిల్లా సాంఘిక సంక్షేమ స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనురాధ పత్య నాయక్ అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అనంతరెడ్డి పార్టీ అధ్యక్షులు అర్జున్ రావు సర్పంచ్ మల్లమ్మ యాదయ్య ఎంపీటీసీ సరితా పంతునాయక్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు రామకృష్ణ.వర్కింగ్ ప్రసిడెంట్ చుక్కనిరంజన్.పార్టీ యూత్ అధ్యక్షులు వడ్డే వెంకటేష్. ఎస్టిసెల్ అధ్యక్షులు రమేష్ నాయక్ మాజీ వార్డు నెంబర్ ఆల్లాజీ.పార్టీ వైస్ ప్రసిడెంట్ పరమేష్. శేఖర్ యాదయ్యా పర్వతాలు పాల్గొన్నారు

# బొమ్మిడి లలిత గార్డెన్‌లో మునుగోడు ఓటర్లతో ఆత్మీయ సమ్మేళనం

రంగారెడ్డి జిల్లా. హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 18 : మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా ఈ రోజు ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని బొమ్మిడి లలిత గార్డెన్ లో మునుగోడు ఓటర్లతో జరిగిన ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర గిరిజన మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ మరియు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి . ఈ సందర్భంగా మాట్లాడుతూ కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు మునుగోడు అభివృద్ధికి దోహద పడతాయని కనుక మునుగోడు ప్రజలు తెరాస పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. తర్వాత మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ నారాయణపురం మండలంలోని పొర్లగడ్డ తండా కింద ఇంకా 9 తండాలు ఉన్నాఇ ఒక్క తండాకూడా సరిగ్గా రోడ్లు లేవు బస్సు సౌకర్యం లేదు ఇక్కడ గిరిజనులు చాలా అవస్థలు పడుతున్నారు ప్రతిరోజు ఈ తండాలో నేను తిరిగి వారి అవస్థలు ప్రత్యక్షంగా చూస్తున్నాను మునుగోడు నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి గెలిచి ఏం చేశాడు ఎందుకు రాజీనామా చేశారు కేవలం కాంట్రాక్టుల కోసమే రాజీనామా చేసి బిజెపిలో చేరాడు ఆరుగురు ఎమ్మెల్యే ఉన్న కాంగ్రెస్ పార్టీని వదిలి ముగ్గురు ఉన్న బిజెపి పార్టీలో చేరి ఏమి అభివృద్ధి చేస్తాడు మునుగోడు ప్రజలు రాజగోపాల్ రెడ్డికి తగిన బుద్ధి చెప్తారని అని ఎద్దేవా చేశారు ఈ ఎలక్షన్లో మునుగోడు నియోజకవర్గంలో గులాబీ జెండా రెపరెపలాడాలని టి ఆర్ ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



అలాగే ఇక్కడ గిరిజనులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు కార్యక్రమంలో పలువురు సీనియర్ నాయకులు, బిక్ష నాయక్ శంకర్ నాయక్ గోపిసింగ్ నాయక్ మరియు జడ్పిటిసి లు ఎంపీటీసీలు సర్పంచులు మాజీ సర్పంచులు పలు విభాగాల చైర్మన్లు,మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గట్టుప్పల్ మండలంలో టిఆర్ఎస్ ప్రచారం

### జడ్పీ చైర్ పర్సన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా. హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 18 : మునుగోడు లో జరుగుతున్న ఉప ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా గట్టుపల్ మండలం & గ్రామం లో రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి విస్తీతంగా ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి ఆడపడుచులకు బొట్టు పెట్టి ఓటు అడిగిన రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ మునుగోడు లో జరుగుతున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సమితి అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఘనవిజయం సాధించబోతున్నారు. ఏ ఇంటికెళ్లి ఓటు అడిగినా గాని ప్రజలు ఒకటే చెబుతున్నారు, ప్రతి ఇంటిలో ఏదో రకమైన సంక్షేమ ఫలాలు అందుతున్నాయి కాబట్టి ప్రజలంతా కూడా తెలంగాణ రాష్ట్ర సమితి వైపె ఉన్నారు. గతంలో పనిచేసిన కాంగ్రెస్ పార్టీ కానీ కేంద్రంలో ఇప్పుడున్న ప్రభుత్వం బిజెపి గాని రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి చేసిందో ప్రజలకు అర్థమవుతుంది. కాబట్టి ఏది ఏమైనప్పటికీ మునుగోడులో టిఆర్ఎస్ పార్టీ భారీ విజయం సాధించబోతుందని ధీమా వ్యక్తం చేశారు



## బాధితులకు భరోసా కల్పిస్తున్న ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ ఎన్నారై సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి



వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 18 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం ఆపద ఉందంటే నేనున్నానని ఏ మాత్రం అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని బాధితులకు అన్ని రకాలుగా . భరోసా కల్పిస్తున్న ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ ఎన్నారై సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేస్తున్న సేవలు .ప్రశంసనీయమని ఐక్యతా పౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వర ప్రసాద్ రెడ్డి ఎంపీటీసీ.సభ్యులు మోతీలాల్ నాయక్నో అన్నారు వెల్దండ .మండల పరిధిలోని పలుకు తండా గ్రామానికి చెందిన . ఇస్లావతు సోమ్లా పక్షవాతానికి.ఎల్ గుర్రై.ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సోమ్ల ను మంగళవారం ఐక్యతా పౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్ రెడ్డి బాధితుని పరామర్శించి ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్.ఎన్నారై సుంకిరెడ్డి రాఘవేందర్. రెడ్డి సమకూర్చిన ఐదు వేల రూపాయలను స్థానిక ఎంపీటీసీ సభ్యులు మోతీలాల్ నాయక్ తోకలిసి వరప్రసాద్ రెడ్డి బాధితునికి అందించారు అన్ని విధాలుగా. అండగా ఉంటామని ఏమాత్రం ధైర్యం కోల్పోకుండా ధైర్యంగా ఉండాలని బాధితునికి సూచించారు కార్యక్రమంలో .సర్పంచ్ బక్కయ్య నాయక్ . మాజీ సర్పంచ్. రామచంద్రయ్య ధర్మ, శివ, లాలు, కష్ణ, కేశ్య, అంజ్య,లక్సమన్,ఫౌండేషన్ సభ్యులు గోపాల్ నాయక్, రమేష్ నాయక్ పాటు తదితరులున్నారు

## గరిడేపల్లి మండల కేంద్రంలో పలు అభివృద్ధి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్ నగర్ అక్టోబర్ 18 ( వార్త మిర్రర్ ప్రతినిధి) : గరిడేపల్లి మండల కేంద్రంలో ఒక కోటి రెండు లక్షల రూపాయల వ్యయంతో (1.02 ఒక కోటి రెండు లక్షల) నిర్మించిన సబ్ మార్కెట్ యార్డ్ గోదాములు నిర్మాణాన్ని ప్రారంభించి అనంతరం ప్రమాదంలో చనిపోయిన రైతులకు టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న 5 లక్షల రూపాయల రైతు బీమా చెక్కులు అప్పన్నపేట గ్రామానికి చెందిన యారగోర్ల భాస్కర్ తల్లి (నామిని) రాములమ్మ కి,పోరెడ్డి లచ్చిరెడ్డి బార్య (నామిని) సునీత కి చెక్కులు పంపిణీ చేసినారు. అనంతరం గరిడేపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాల నందు 40 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న మన ఊరు - మన బడి అభివృద్ధి పనులకు పరిశీలించి, కస్తూర్బా హాస్టల్ నందు మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని పరిశీలించి పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేసినారు కస్తూరిబా హాస్టల్ నందు విద్యార్థులు శాలువాతో ఘనంగా శానంపూడి సైదిరెడ్డి సన్మానించారు అనంతరం ఉపాధ్యాయులందరూ కలిసి సమాన పనికి సమాన వేతనం అందించాలని హాస్టల్లో వారి ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది. అందుకు సానుకూలంగా ఆయన స్పందించారు ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి ఎస్ ఓ యల్లావుల శైలజ ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్,



ఎంపీటీసీ కడియం స్వప్న కస్తూరిబా ఉపాధ్యాయులు టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కృష్ణ నాయక్, పిఏసిఎస్ చైర్మన్ బొప్పారపు రామయ్య, వైస్ ఎంపీపీ హుజూర్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ హుజూర్ నగర్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ముడేం గోపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు



## వైద్యం విద్య ఉపాధి సేవా కార్యక్రమాలు ఐక్యత ఫౌండేషన్

### మానవసేవే మాధవసేవ అనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న ఐక్యత ఫౌండేషన్ సేవలు

### తాడెం శ్రీరాములుకి ఆర్థిక సాయం అందించిన ఐక్యత ఫౌండేషన్

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ పట్టణంలోని 11వ వార్డు ప్రేమ్ నగర్ కాలనీకి చెందిన తాడేం శ్రీరాములు ప్రమాదవశాత్తు కిందపడి ఒక కాలు ఒక చేయి పనిచేయక నడవలేని స్థితిలో ఉన్న విషయం ఫౌండేషన్ సభ్యుల ద్వారా తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మెడిసిన్ కొరకు తక్షణ సాయం కింద రూ.5000 వేల ఆర్థికసాయం ఫౌండేషన్ సభ్యుల ద్వారా తాడెం శ్రీరాములు కు అందజేయడం జరిగింది రుపేదలకు ఆపదలో చిరు సాయంగా తక్షణ ఎమర్జెన్సీ అవసరాల కోసం ఫౌండేషన్ సేవలు ఎల్లప్పుడూ కొనసాగుతాయని తెలిపారు ఈ సందర్భంగా శ్రీరాములు కుటుంబ సభ్యులు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు చంద్రశేఖర్, మేడిగడ్డ మల్లేష్, అప్కారి వెంకటేష్, జయరాం తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

### ఎంపీపీ గూడెపు శ్రీనివాస్

హుజూర్ నగర్, అక్టోబర్ 18 వార్త మిర్రర్ ప్రతినిధి : మంగళవారం ప్రభుత్వం ఉన్నత పాఠశాల హుజూర్ నగర్ ను ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ మండల విద్యాధికారి భూక్య సైదా నాయక్ తో కలిసి సంయుక్తంగా సందర్శించారు. ఈ సందర్భంగా వారు పాఠశాల తరగతి గదులను, మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, అంతేకాకుండా పేద విద్యార్థులైన విద్యార్థులకు యూనిఫాం మరియు మధ్యాహ్న భోజన పథకం లాంటి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేసి వారికి నాణ్యమైన విద్య అందిస్తుందని తెలియజేశారు. ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యాభివృద్ధికి వారి వంతు కృషి చేయాలని, అంతేకాకుండా విద్యార్థుల లక్ష్యసాధనకు తోడ్పడాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో మరియు ఉపాధ్యాయులతో కలిసి మధ్యాహ్న భోజనం రుచి చూశారు. మధ్యాహ్న భోజనం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మల్లెల ఉదయశ్రీ, తాతరాజు శ్రీనివాస్, లోకసాని శ్రీనివాసరెడ్డి, మాతంగి ప్రభాకర్ రావు, యరబోయిన ఉపేందర్ అన్వేష్, వెంకటేశ్వర్లు, జనార్దన్ రెడ్డి, సిఆర్పి సైదులు తదితరులు పాల్గొన్నారు.




# మునుగోడులో పాల్వాయి స్రవంతి గెలుపు ఖాయం: బిల్యానాయక్

మర్రిగూడ అక్టోబర్ 18 వార్త మిర్రర్ : దేవరకొండ నియోజకవర్గ కాగ్రెస్ నాయకులు టీపిసిసి మెంబర్ బిల్యా నాయక్ మంగళవారం నాడు మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామంలోని స్థానిక దళిత కాలనీ లో మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి రెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ ఇంటింటా కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపగడపకు వెలుతూ కాంగ్రెస్ పార్టీ గొప్పతనాన్ని గురించి వివరిస్తు తమ అమూల్యమైన ఓటును సర్వాయి స్రవంతి కి ఏసి గెలిపించాలని ఆయన కోరారు. ఈసందర్భంగా బిల్యా నాయక్ మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికలో ప్రజలకు ఓటు అడిగే నైతిక హక్కు కేంద్రంలో ఉన్న బీజేపీకి,రాష్ట్రంలో ఉన్న టిఆర్ఎస్ కి లేవని, ఆయన మండిపడ్డారు. అదేవిధంగా ఈ రెండు ప్రభుత్వాలు కలిసి ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు.ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేయాలని అన్నారు.ఈకార్యక్రమంలో గ్రామా శాఖ అధ్యక్షుడు రాజశేఖర్,బిక్షమయ్య,మోతీరం, జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





## మంత్రికి మంగళారతుల స్వాగతంతో మహిళలు

### ఇంటింటికి ప్రచారంలో మంత్రి గంగుల కమలాకర్

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా ప్రచారంలో భాగంగా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మహిళలు మంత్రికి మంగళహారతులతో స్వాగతం పలికారు అనంతరం ఆయన ఇంటింటికి తిరుగుతూ మంత్రి గంగుల కమలాకర్ ప్రచార నిర్వహించి ఓటును ప్రజలకు అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా టిఆర్ఎస్ ప్రచారంలో దూసుకుపోతుందని భారీ మెజార్టీతో టిఆర్ఎస్ అభ్యర్థి గెలవడం ఖాయం అని పేర్కొన్నారు.వ్యవసాయదారులను రైతులను ఎలాంటి పంటలు వేస్తున్నారో కనుక్కుంటూ రైతులు వడ్లను అమ్ముకోవడంలో కేంద్ర బిజెపి సర్కార్ చూపిస్తున్న వివక్షను ఎండగడుతూ వారికి అర్థమయ్యేలా వివరించారు. కెసిఆర్ ఆదేశంతో వడ్ల మంత్రిగా ప్రతి గింజను సేకరిస్తున్నామన్నారు.ఉప ఎన్నిక ఎందుకు వచ్చిందని మంత్రి అడిగితే రాజగోపాల్ రెడ్డి స్వార్థం కోసం వచ్చిందని ప్రజలు సమాధానం ఇవ్వడం గమర్శనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గోపాల్,సంస్థాన్ నారాయణపురం ఎంపీపీ ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ జెక్కిడి జంగారెడ్డి,మాజీ జెడ్పిటిసి బొల్ల శివశంకర్,మాజీ సర్పంచ్ ఏర్పుల అంజమ్మ తదితరులు పాల్గొన్నారు

# మునుగోడులో గులాబీ జెండా ఎగరడం ఖాయం

### రెండు, మూడు స్థానాలకు కాంగ్రెస్, బీజేపీ మధ్య గట్టి పోటీ
### టిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్న మునుగోడు ప్రజలు
### దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



నాంపల్లి అక్టోబర్ 18 వార్త మిర్రర్ : మునుగోడులో గులాబీ జెండా ఎగరడం ఖాయం అని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు .మంగళవారం నాంపల్లి మండలం లక్ష్మపురం గ్రామంలో ఇంటింటికీ ప్రచారం కార్యక్రమంలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పాల్గొని కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... వచ్చేనెల 3న జరుగనున్న మునుగోడు ఉపఎన్నికలో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని నియోజకవర్గ ప్రజలను అభర్థించారు. కాంట్రాక్టు కోసం కక్కుర్తి పడి బీజేపీలో చేరి మునుగోడు నియోజకవర్గ ప్రజలను మోసం చేసిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డికి ఉపఎన్నికల్లో ఓటర్లు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. 22వేల కాంట్రాక్టు ఇస్తారనే కమిట్మెంట్ తో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బీజేపీలో చేరారని ఆయన ఆరోపించారు. ఉప ఎన్నికలో గెలిచేందుకు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి బరితెగింపునకు పాల్పడుతున్నారని విమర్శించారు. మునుగోడు ఉప ఎన్నికలో గెలిచేందుకు రూ. 500 కోట్లు ఖర్చు చేస్తానని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బీజేపీ పెద్దలకు చెప్పినట్టు సమాచారం ఉందని శుక్రవారం టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ మీడియాతో చిట్‌చాట్‌లో వెల్లడించారని అన్నారు. బీజేపీ ఎంత ఖర్చుపెట్టినా గెలవదని ఆయన చెప్పారు. మునుగోడులో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపొందడం ఖాయమని, రెండు, మూడు స్థానాలకు కాంగ్రెస్, బీజేపీ మధ్య గట్టి పోటీ ఉందని ఆయన అన్నారు. టీఆర్ఎస్ సర్కారు ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి చైతన్యపర్చాలని పార్టీ శ్రేణులకు ఆయన దిశా, నిర్దేశం చేశారు. ఉపఎన్నికలో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం ప్రతీ కార్యకర్త క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. స్వలాభం కోసం ఆయన కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి పార్టీ మారారని విమర్శించారు.వ్యవసాయ రంగంలో అద్భుతాలను సృష్టించాలనే ఉద్దేశంతో కేసీఆర్ అనేక ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నారని అన్నారు. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మునుగోడు నియోజకవర్గ టీఆర్ఎస్ ఇంఛార్జీ గా కొనసాగుతూ విశేష సేవలందిస్తున్నారని ఆయన తెలిపారు. రైతుల్లో నవచైతన్యానికి సీఎం కేసీఆర్ నాంది పలికారు. రైతు బంధు పథకం ద్వారా ప్రభుత్వం ఎకరాకు రూ.10వేలు పంట సాయం అందిస్తున్నదని రైతులను చైతన్యపరిచారు. అన్నదాత మృతి చెందిన వారం రోజుల్లో రైతు బీమా పథకం ద్వారా చనిపోయిన రైతు కుటుంబానికి సర్కారు రూ.5 లక్షలు అందజేస్తున్నదని గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. రైతులు పండించిన పంటకు మార్కెటింగ్, గిట్టుబాటు ధర కల్పించేందుకు కృషి చేశారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలనే సీఎం కేసీఆర్ ఆకాంక్షకు అనుగుణంగా వ్యవసాయ రంగానికి కీలకంగా మారనున్న సాగునీరు, విద్యుత్, పెట్టుబడి సాయం,విత్తనాలు, ఎరువుల సాయం తదితర అంశాలపై ముఖ్యమంత్రి కేసీఆర్ తో సుదీర్ఘంగా చర్చించి సమస్యల పరిష్కారంపై తనదైన ముద్ర వేశారు. మిషన్ భగీరథ పథకం ద్వారా అడుగంటిన 45వేల చెరువుల పునరుద్ధరణ కోసం కృషి చేశారు. 24 గంటల ఉచిత విద్యుత్ గురించి అన్నదాతల్లో చైతన్యం పెంచారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ప్రాజెక్టులకు రూ.24,205 కోట్లు ఇవ్వాలని నితి అయోగ్ సిఫారసు చేసినా కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ టీఆర్ఎస్ పేరును భారత్ రాష్ట్ర సమితిగా రూపాంతరం చేశారు. దేశ రాజకీయాల్లో తెలంగాణ సీఎం కేసీఆర్ కీలక పాత్ర పోషించనున్నారని ఆయన తెలిపారు. సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ ప్రకటన అనంతరం దేశ వ్యాప్తంగా చర్చ కొనసాగుతోందన్నారు. రాజకీయంలో పెను ప్రకంపనలు చోటు చేసుకున్నాయని ఆయన అన్నారు. ఇప్పటికే అనేక రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మాజీ సీఎంలు కేసీఆర్ కు మద్దతుగా నిలిచారని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతు బంధు అధ్యక్షుడు ఏడుదోడ్ల రవీందర్ రెడ్డి,కంకణాల వెంకట్ రెడ్డి,ఏడుదోడ్ల ప్రభాకర్ రెడ్డి,ఎంపీటీసీ రమేష్,దొంతం చంద్రశేఖర్ రెడ్డి,గున్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,వింజమూరి రవి తదితరులు పాల్గొన్నారు.



## మునుగోడు"గోడును"తీర్చాలనే రాజన్న కదిలిండు..

### కోమటిరెడ్డి లక్ష్మీ రాజగోపాల్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మునుగోడు లో అభివృద్ధి కి నోచుకోలేని మునుగోడు గోడును తీర్చాలనే సంకల్పంతో రాజీనామా చేసి రాజగోపాల్ రెడ్డి కదిలిండు అని కోమటిరెడ్డి లక్ష్మి రాజ్ గోపాల్ రెడ్డి అన్నారు. మండలంలోని ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా జనగామ,వావిలపల్లి, లచ్చమ్మ గూడెం,చిల్లపురం అలాగే గిరిజన తండా లు కొర్ర తండా,డాక్ తండా,రాధ నగర్ తండా, పొర్ల గడ్డ తండా ల్లో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించి ఓటు వేయాలని అభ్యర్దించారు.అనంతరం వారు మాట్లాడారూ రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేసింది మునుగోడు ప్రజల అభివృద్ధికె కానీ సొంత లాభాల కోసం కాదన్నారు.ఎమ్మెల్యే గా ఉన్న అధికార పార్టీ నిధులు కేటాయించకుండా అడ్డుపడుతున్నారని రాజీనామా చేసి బీజేపీ లో చెరరన్నారూ, మరొకసారి బీజేపీ నుండి గెలిపించి కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు సమకూర్చేలా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లే బాధ్యత రాజగోపాల్ రెడ్డి ది అని ఆమె అన్నారు.అనంతరం ప్రజల్లో తిరుగుతూ బీజేపీ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో నాగార్జున సాగర్ ఇంచార్జ్ నివేదిత రెడ్డి,కరంటోతు శ్రీనునాయక్, భిక్షపతి నాయక్,డాక్ తండా సర్పంచ్ జ్యోతి,తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి టిఆర్ఎస్‌లకు ఓటు అడిగే నైతిక హక్కు లేదు

### దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలు నాయక్

మర్రిగూడ అక్టోబర్ 18 వార్తా మిర్రర్ : టిఆర్ఎస్. బీజేపీ పార్టీలకు ఓటు అడిగే నైతిక హక్కు లేదని దేవరకొండ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నేనవత్ బాలునాయక్ అన్నారు.మంగళవారం మర్రిగూడ మండలం వట్టిపల్లి గ్రామంలోని దళిత కాలనిలలో మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి రెడ్డి గారి గెలుపును ఆకాంక్షిస్తూ ఇంటింటా కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా బాలునాయక్ మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికలో ప్రజలకు ఓటు అడిగే నైతిక హక్కు కేంద్రంలో ఉన్న బీజేపీ కి.రాష్ట్రంలో ఉన్న టిఆర్ఎస్ కి లేవని. అదేవిధంగా ఈ రెండు ప్రభుత్వాలు కలిసి ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు.ప్రజలకు న్యాయం జరగాలంటే. కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేయాలని అన్నారు.ఈకార్యక్రమంలో పీసీసీ సభ్యులు సిరాజ్ ఖాన్ .యువజన కాంగ్రెస్ రాష్ట్ర నేత కొర్ర రాంసింగ్ నాయక్ .వట్టిపల్లి మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి.గ్రామా శాఖ అధ్యక్షుడు నర్సిరెడ్డి,వెంకట్ రెడ్డి.బిక్షమాయ్య గౌడ్ .భగథ్.శంకర్ యాదవ్.మహేష్. గణేష్. శివ తదితరులు పాల్గొన్నారు.



# వెలమకన్నే గ్రామంలో ప్రచార హెూరు.. గులాబీ జోరు



### ప్రచారం నిర్వహించి ఓటు అభర్థిస్తున్న ఎమ్మెల్యే చల్లా

పరకాల : వార్త మిర్రర్ : మునుగోడు నియోజకవర్గం గట్టుప్పల్ మండలం వెలమకన్నె గ్రామంలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఉదయమే టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి ఓటు వేయాలని కోరుతూ. ఆయన ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ప్రజా సంక్షేమానికి పట్టం కట్టాలంటే టీఆర్ఎస్ కు మాత్రమే ఓటేయాలని కోరారు. గ్రామంలోని వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తూ బాగోగులు తెలుసుకుంటు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. గ్రామాలను అభివృద్ధి చేసుకునే అద్భుత అవకాశం మునుగోడు ప్రజలకు వచ్చిందన్నారు. వచ్చిన మంచి అవకాశాన్ని వదులుకోకుండా టీఆర్ఎస్‌ను గెలిపించుకొని గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్, సిపిఎం, సిపిఐ, మండలాల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## గిరిజనులకు న్యాయం చేయని బిజెపి ఒటేందుకేయాలి

### గిరిజన సంఘం అధ్యక్షుడు ధర్మానాయక్

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : గిరిజనులకు న్యాయం చేయలేని బీజేపీ పార్టీ కి ఒటేందుకేయలి అని తెలంగాణ గిరిజన సంఘ అధ్యక్షుడు ధర్మానాయక్ ప్రశ్నించారు.మంగళవారం సంస్థాన్ నారాయణపురం మండలంలోని తండాలలో పర్యటించారు తెలంగాణ ప్రభుత్వం గిరిజనులకు 10 శాతం కల్పిస్తూ కేంద్ర ఆమోదానికి పంపారని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ఆ బిల్లును ఆమోదించకుండా వాపస్ పంపిందని విమర్శించారు.తెలంగాణకు రావాల్సిన గిరిజన యూనివర్సిటీ,బయ్యారం ఉక్కు కర్మాగారాన్ని బిజెపి ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. బిజెపి ఎంపీ సోయం బాబూరావు గిరిజనులకు అన్యాయం చేస్తూ ఎస్టీ జాబితా నుంచి లంబాడాలను తొలగించాలని ప్రతిపాదన చేసినట్లు ఆరోపించారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు గిరిజనులకు వ్యతిరేకంగా బిజెపి ప్రభుత్వాలు నాయకులు పనిచేస్తున్నారని విమర్శించారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఓడించి టిఆర్ఎస్ అభ్యర్థి కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు ఆర్ శ్రీరామ్ నాయక్,గుగులోతు ధర్మ, ధీరావత్ రవి నాయక్,ఎం. బాలు నాయక్, రవి నాయక్, ఆర్. శేఖర్, రామ్ కుమార్, శ్రీనివాస్ నాయక్, శ్రీను నాయక్, పతిలాల్ నాయక్, శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు



## మీకోసం మేమున్నాం... ఉప్పల లింగస్వామి..

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మీకోసం మేమున్నాము అని బీజేపీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి అన్నారు.మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారానికి ఇంచార్జ్ దుబ్బాక శాసన సభ్యులు రఘునందన్ రావు 10వ వార్డులో నల్లాల బావి దగ్గర బీజేపీ కి ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న సమయంలో అక్కడ ఉన్న కాలనీ వాసులు, స్థానికులు వారి గల్లీలో రోడ్ల పరిస్థితి వివరించగా వెంటనే స్థానిక మండల బిజెపి నాయకులు ఉప్పల లింగస్వామి తన సొంత ఖర్చు తో 10 వేల రూపాయలతో ఆ రోడ్డుపై మట్టి పోయించి, డోజర్ తో మరమ్మతులు చేయించారు.ఆ కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు




## మా ఇంట్లోట్లు టిఆర్ఎస్‌కే..

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మునుగోడు లో ఉప ఎన్నిక భాగంగా నారాయణపురం లో కొన్ని కొన్ని ఇండ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు మా ఇంటికి అందుతున్నాయని,బత్తాయి పువ్వులు మా ఇంటికి రావద్దని,కాంట్రాక్టుల కోసం పార్టీ మారిన నాయకులు మాకొద్దని మా ఇంట్లో అందరి ఓటు కారు గుర్తుకే ఓటు వేస్తామని పోస్టర్లను వారి వారి ఇండ్ల తలుపులకు గేటుకు వేసి ఇతర పార్టీ వాళ్లు ఓటు అడిగే హక్కు లేకుండా తిరిగి వెళ్లాలని ఇలా పోస్టర్లను అంటించుకుని ఆకర్షించాయి

# మునుగోడులో నీలి జెండా ఎగరడం ఖాయం



## బిసిలు చూపు బీఎస్పీ వైపే..
## బీఎస్పీ స్టేట్ చీఫ్ ఆర్. ఎస్ ప్రవీణ్ కుమార్

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ మునుగోడు లో నీలి జెండా ఎగరడం ఖాయం అని ఆర్ .ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. బీఎస్పీ బలపర్చిన అభ్యర్థి దాసోజు వెంకటాచారి ఏనుగు గుర్తుకు ఓటు వేయాలని ఓటును అభ్యర్థించారు.అనంతరం మాట్లాడారు. నియోజకవర్గం అంతట ప్రతి గ్రామంలో బాధలున్నాయి అన్నారు.రోడ్లు లేక పిల్లలు చదువులకు దూరమవుతున్నారన్నారు.ఇంత వరకు నియోజకవర్గం లో జరిగిన ఎన్నికల్లో ఎప్పుడు ఇతర పార్టీలు బిసిలకు టికెట్ ఇవ్వలేదని కేవలం బీఎస్పీ మాత్రమే బిసిలకు టికెట్ ఇచ్చి గుర్తు చేశారు.రాజీనామా చేసి బీజేపీ పార్టీ లో చేరిన రాజ్ గోపాల్ రెడ్డి కంపెనీ లాభలకోసం ప్రజలను ఇబ్బంది పెట్టి ఉప ఎన్నికలు తెచ్చిండు, డబ్బు సంచులతో. మందు సీసాలతో వచ్చి మభ్యపెట్టితే వారి ప్రలోభాలకు లొంగోద్దాని పేర్కొన్నారు.గత ఏడూ దశాబ్దాలుగా అణచివేతకు గురైన బహుజనులు తమ బాధలు,కష్టలనుండి విముక్తి కలిపించుకోవడానికి బిసిలనే గెలిపించుకోవడానికి సిద్ధమయ్యారన్నారని స్పష్టం చేశారు.

# కాళ్లు మొక్కుతా కారును గెలిపించండి..

## కాళ్లు మొక్కి ఓటు అడుగుతున్న ఎంపీటీసీ..

సంస్థాన్ నారాయణపురం,వార్త మిర్రర్ : కాళ్లు మొక్కుతా కారుకు ఓటేయి అవ్వ అంటూ గుడిమల్కాపురం ఎంపీటీసీ భర్త శివరాత్రి సాగర్ ఓ వృద్ధురాలిని ఓటేయమని కోరారు.సంస్థాన్ నారాయణపురం మండలం మహమ్మదాబాద్ గ్రామంలో మంగళవారం రాత్రి టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గుడిమల్కాపురం ఎంపీటీసీ శివరాత్రి కవిత భర్త శివరాత్రి సాగర్ ఇంటింటి ప్రచారంలో ఒక వృద్ధురాలిని కాళ్లు మొక్కి ఓటు అడిగారు.అలాగే గ్రామంలోని ఇంటింటికి తిరిగి టిఆర్ఎస్ ని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు ఎస్సీ రజాక్, మహమ్మదాబాద్ గ్రామ సర్పంచ్ మల్లేపల్లి సునీత, ఉపసర్పంచ్ మాధురి, టిఆర్ఎస్ నాయకులు ప్రముఖ రెడ్డి ,సమరసింహారెడ్డి, పాపయ్య యాదవ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# టిఆర్ఎస్ అంటేనే సంక్షేమ పథకాలు: ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి



మునుగోడు.వార్త మిర్రర్ : టిఆర్ఎస్ అంటేనే సంక్షేమ పథకాలని ప్రజలు భావిస్తున్నారని ఎమ్మెల్సీ రైతు బందు సమితి రాష్ట్ర అధ్యక్షులు పల్ల రాజేశ్వర్ రెడ్డి అన్నారు మంగళవారం మండల పరిధిలోని కోతులారం గ్రామంలో మునుగోడు TRS పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపుకై కారు గుర్తుకు ఓటు వెయ్యాలి అని గడపగడకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సంక్షేమ నికి ఉప ఎన్నికల్లో పట్టం కట్టాలని ఓటర్లను అభ్యర్థించారు ,రైతు బంధు ,రైతు భీమా 24 గంటల నాణ్యమైన కరెంటు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం దేశంలోనే తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు ఈ కార్యక్రమంలో కోతులారం సర్పంచ్ జాజుల పారిజాత ,ఎంపీటీసీ చెరుకు కృష్ణయ్య,మాజీ సర్పంచ్ జక్కల లోకేష్ ,జాజుల నర్సింహ , బంగారు రవి ,కందుల నర్సింహ, కందుల రాజు ,గుండు చెన్నకృష్ణయ్య కందుల లింగస్వామి ,అనిల్ ,నర్సింహ,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# చండూరు మున్సిపాలిటీ ఇంటింటి ప్రచారంలో ఆనందభాస్కర్

రంగారెడ్డి జిల్లా. హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 18 : మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా చండూరు పట్టణంలో స్థానిక బిజెపి నాయకులతో కలిసి మార్కండేయ నగరలో పలు నేతన్నల కుటుంబాలను కలుసుకున్న మునుగోడు ఉప ఎన్నిక స్టార్ క్యాంపెయినర్ రాపోలు ఆనంద భాస్కర్ వారిని కలుసుకొని నేతన్నల యోగక్షేమాలను తెలుసుకొని, వారు నేస్తున్న చీరలను పరిశీలించి వారి సమస్యలను విన్నారు,ఈ నవంబర్ మూడోవ తారీఖు నాడు మునుగోడు నియోజకవర్గంలో ఒక ధర్మ యుద్ధం జరగబోతున్నది ఆ ధర్మ యుద్ధంలో ప్రజలంతా ధర్మం వైపు నిలబడాలని ప్రజలను కోరిన రాపోలు బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఒక్క నిజాయితీ గల నాయకుడు ఏ ఒక్క నాయకుడు కూడా రాజగోపాల్ రెడ్డి అవినీతిపరుడ అన్ని నిరూపించలేరు అన్ని అన్నారు రాపోలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికీ మద్దతుగా ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది.



# వెల్మకన్నేలో ప్రచార హోరు.. గులాబీ జోరు



## ఓటు అభర్ధిస్తున్న ఎమ్మెల్యే చల్లా...

మునుగోడు.వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా టిఆర్ఎస్ ప్రచారం జోరందుకుంది యువకుల జై తెలంగాణ నినాదాలతో గ్రామాలు హోరెత్తుతున్నాయి. వెల్మకన్నె గ్రామంలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి ఓటు వేయాలని ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ప్రజా సంక్షేమానికి పట్టం కట్టాలంటే టీఆర్ఎస్ కు మాత్రమే ఓటేయాలని కోరారు. గ్రామంలోని వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తూ బాగోగులు తెలుసుకుంటు... తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. గ్రామాలను అభివృద్ధి చేసుకునే అద్భుత అవకాశం మునుగోడు ప్రజలకు వచ్చిందన్నారు. వచ్చిన మంచి అవకాశాన్ని వదులుకోకుండా టీఆర్ఎస్‌ను గెలిపించుకొని గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్, సిపిఎం, సిపిఐ, మండలాల ముఖ్య నాయకులు, గ్రామ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




## ఓట్ల కోసమే కేసీఆర్ తాయిలాలు: ఈటల రాజేందర్

మునుగోడు.వార్త మిర్రర్ : ముఖ్యమంత్రి కేసీఆర్ ఓట్ల కోసమే తాయిలాలు ప్రకటిస్తారని హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ విమర్శించారు మంగళవారం మండల కేంద్రంలో జరిగిన నాయిబ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేళన నానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల కష్టాలు పట్టించుకోకుండా జాతీయ పార్టీ పేరుతో తెలంగాణ ప్రజల సమస్యలను గాలికి వదిలేశారని ఆరోపించారు ప్రశ్నించే వారు అంటే కెసిఆర్ కు గిట్టదని అందుకే నన్ను బయటకు పంపించారు అన్నారు మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని గెలిపించాల్సిన చారిత్రక అవసరం ఉందన్నారు ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ ఆచారి వికాస్ ఆలె భాస్కర్ లక్ష్మణ్ దివాకర్ గంద్ర నళిని తదితరులు పాల్గొన్నారు.



## టీఆర్ఎస్ గెలుపు కోసం ప్రచారం..
## రాష్ట్ర ఇండస్ట్రియల్ చైర్మన్.. అమరవాది లక్ష్మీ నారాయణ

మునుగోడు.వార్త మిర్రర్ : ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నివర్గాల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తున్నారని అందుకే ఆపార్టీ కి తమ మద్దతు ఇస్తున్నామని రాష్ట్ర ఇండస్ట్రియల్ చైర్మన్ అమరావతి లక్ష్మీనారాయణ అన్నారు మంగళవారం మునుగోడు మండల కేంద్రంలో మునుగోడు టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా అన్ని వ్యాపార దుకాణాల వ్యాపారులను కలిసి ఓటు టీఆర్ఎస్ కు వేయాలని కోరారు. ఈకార్యక్రమంలో గుత్తా సుఖేందర్ రెడ్డి యువసేన అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, మునుగోడు తొమ్మిదో వార్డు సభ్యులు యడవెల్లి సత్యవతి సురేష్ కుమార్, మల్లగాని శ్రీనివాస్, ఇడుకుళ్ళ రామకృష్ణ గార్లపాటి గణేష్ ఆగిర్ వెంకటేష్ పొన్నం లక్ష్మయ్య గౌడ్ రంగా వెంకటేశ్వర్లు శిలా సత్యనారాయణ, గజ్జల కిషన్ నవీన్ చిన్నస్వామి, శ్రీనివాస్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.






## నాకు పింఛన్ ఇస్తుంది సర్‌కారు..

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : టిఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో అభ్యర్థి గ్రామంలో. తండాల్లో తిరుగుతున్న నేపథ్యంలో ఒక వృద్ధురాలు "సర్" కారు ప్రచారానికి వచ్చిందని ఆవేదనతో మేడలా కండువా ఏసుకొని చేతులో రెండు కర్రల పట్టు సహాయం తో నడుచుకుంటూ అభిమానంతో సమావేశాన్నీ వీక్షించి టిఆర్ఎస్ కె నా ఓటు అంటూ ఆనందించింది.



## ఇంటింటికి సంక్షేమ పథకాలు గుర్తు చేస్తూ ప్రచారం కొనసాగిస్తున్న జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి

టేకుమట్ల : వార్త మిర్రర్ : మునుగోడు నియోజకవర్గం చల్లేడు గ్రామంలో ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి ఆదేశాల మేరకే మునుగోడు మండలంలోని చల్లేడు గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించి కేసీఆర్ ప్రభుత్వ సంక్షేమ పథకలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటే వేసి టిఆర్ఎస్ అభ్యర్థి కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించి సీఎం కేసీఆర్ కు కానుకగా అందజేయాలని టేకుమాట్ల జడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు మండల నాయకులు టేకుమాట్ల, పంగిడిపల్లి, ఎంపీటీసీలు గంధం వజ్ర సారయ్య, రాఘవపూర్ సర్పంచ్ మహిపలరెడ్డి, ధూబ్యాల సర్పంచ్ ఉమేధర్ , సోమనపల్లి సర్పంచ్ మహేష్ పాల్గొన్నారు.



## మాజీ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ఇంటింటి ప్రచారం

రంగారెడ్డి జిల్లా అర్బన్ వార్త మిర్రర్ అక్టోబర్ 18 : ఈరోజు మందల్లగూడెం గ్రామపంచాయతీలోని సింగరాయ చెరువు గ్రామంలో ఇంటింటికి గడప ప్రచారం నిర్వహించినట్టు డిసిసి మాజీ కార్యదర్శి నల్ల నరేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆ గ్రామంలో ప్రచారం చేస్తున్నప్పుడు కాంగ్రెస్ పార్టీకి ఎంతో అనుకూలంగా ఉన్నారు. మాజీ మంత్రి అయిన పాల్వాయి గోవర్ధన్ రెడ్డి కుమార్తె కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన పాల్వాయి స్రవంతి గెలుపు తద్యమని మునుగోడు నియోజకవర్గం లోని ఏ గ్రామం వెళ్లిన ఏ గడపకు వెళ్ళిన అదే మాట చెబుతున్నారు తన తండ్రి లాగానే కల్లాకపటం లేని మనిషిని ఎప్పుడూ ప్రజల మధ్యలో ఉండే మనిషిని నరేందర్ రెడ్డి తెలియజేశారు.



## ప్రజాధారణ చూస్తుంటే బీజేపీ గెలుపు ఖాయం..
## పార్టీలోకి ఆహ్వానిస్తున్న దుబ్బాక ఎమ్మెల్యే రఘు నందన్ రావ్

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల భాగంగా సర్వేలు గ్రామంలో ఎన్నికల ఇంచార్జ్.దుబ్బక ఎమ్మెల్యే రఘునందన్ రావ్ ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించి బీజేపీ అభ్యర్థి రాజ్ గోపాల్ రెడ్డి. కి ఓటు వేయాలని అభ్యర్దించారు. అనంతరం పార్టీలోకి పలువురు భారీగా చేరగా ఆయన కండువా కప్పి ఆహ్వానించి మాట్లాడుతూ మునుగోడు లో బీజేపీ గెలుపు ఖాయమని రోజు రోజుకు ప్రజల ఆదరణ చూస్తుంటే దుబ్బాక లో ప్రజలు టిఆర్ఎస్ ప్రభుత్వానికి ఇచ్చిన షాక్ ని మునుగోడు లో కూడా అదే పరిస్థితి టిఆర్ఎస్ ప్రభుత్వ నికి సరైన బుద్ధి చెప్తారన్నారు.బీజేపీ కోరుకునేది ఒకటే వారసత్వాన్ని దింపాలని అన్నారు.ప్రజలకు ఆశ చూపించి మభ్యపెడుతూ ప్రలోభాలకు గురి చేస్తున్నారు.అధికారంలో ఉన్న ప్రభుత్వం మునుగోడు గుర్తు రాలేదా ఇయ్యాల వచ్చి దత్తకు తీసుకుంటా అంటుండు అని ప్రశ్నించారు. ప్రజలు మీ ఉత్త మాటలకు మోసపోరు అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన నాగుర్ల

పరకాల : వార్త మిర్రర్ : నడికూడ మండలం నర్సక్క పల్లె గ్రామంలో మంగళవారం టీఆర్ఎస్ పార్టీ నాయకులు అముదాపురం శ్రీధర్,గ్రామ కారోబారి ఆముదాపురం వినయ్ ల తండ్రి అముదాపురం శివాజీ మృతి చెందగా పార్థీవ దేహానికి పూలమాల వేసి,నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి,పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు వారితో పాటు టీఆర్ఎస్ నాయకులు మారుజోడు రాంబాబు,జెండా రాజేష్ ,భలెరావు మనోహర్ రావు,టీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తాళ్ళపల్లి రమేష్,తెలంగాణ బిసి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వరికెల కిషన్ రావు, ఆర్ఎంపి & పిఎంపీల ల సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు నాగుర్ల సంతోష్ రావు,బాపురావు,కిషన్ రావు,మ్నెగిలి తదితరులు పాల్గొన్నారు.



# చేనేత రంగ సమస్యలపై మంత్రి కేటీఆర్ బహిరంగ చర్చకు సిద్ధమా?

### బీసీ రాజ్యాధికార సమితి కన్వీనర్ దాసు సురేష్



రంగారెడ్డి జిల్లా. హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 18 : అందితే జుట్టు అందక పోతే కాళ్ళు పట్టుకునే విధానాన్ని తెరాస ఇకనైనా వీడాలి హామీలే తప్ప అమలుకు నోచుకోని తెలంగాణ చేనేత రంగ విధానాలపై , బిసి రాజ్యాంగ సమితి కన్వీనర్ దాసు సురేష్ మాట్లాడుతూ నకిలీ చేనేత వస్త్రాల ముసుగులో కోట్ల రూపాయల ప్రజల సొమ్మును కొల్లగొడుతున్న షాపింగ్ మాల్ ల అక్రమాలపై బహిరంగ చర్చకు సంబంధిత మంత్రి కేటీఆర్ సిద్ధమా అని బీసీ రాజ్యాధికార సమితి కన్వీనర్ దాసు సురేష్ బహిరంగ సవాల్ విసిరారు. చేనేత వర్గాన్ని తెరాస పార్టీ మోసం చేసినంత గతంలో ఏ ప్రభుత్వము వ్యవహరించలేదని తెలిపారు. మునుగోడులో తెరాస అభ్యర్దిని గెలిపించమని కేటీఆర్ స్వయంగా స్థానిక నాయకులను ప్రాధేయపడుతుండటం విడ్డూరంగా ఉందన్నారు అధికారం ఇచ్చిన నాటినుండి కేసీఆర్ ప్రభుత్వం ఈ వర్గపు అవసరాలను,ఆకాంక్షలను నెరవేర్చే విధంగా పాలన కొనసాగిస్తే మంత్రి కేటీఆర్ కు ఈ దుస్థితి పట్టేది కాదన్నారు.అవకాశవాద రాజకీయాలను బీసీ లు ఉపేక్షించరని అందితే జుట్టు అందక పోతే కాళ్ళు పట్టుకునే విధానాన్ని తండ్రీ కొడుకులు ఇకనైనా మానుకోవాలని నల్గొండ జిల్లాలో అత్యధిక సంఖ్యలో ఉన్న చేనేత కార్మికుల ఆత్మహత్య బాధిత కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత మంత్రి పై ఉంది వరంగల్ లో కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ నేటికీ ఎందుకు ప్రారంభం కాలేదో . ఈ ప్రశ్నలన్నిటికీ మునుగోడు కేంద్రంగా బహిరంగ చర్చకు సిద్ధమా అని దాసు సురేశ్ కేటీఆర్ ను ప్రశ్నించారు సొంత రాష్ట్రం లో చేనేత రంగ సమస్యలను పరిష్కరించలేని తండ్రీ కొడుకులు పక్క రాష్ట్రాలకు వలస పోయిన నేత కార్మిక సోదరులను బిఆర్ఎస్ పార్టీతో కలిసిరావాలని కోరుకోవడం ముమ్మాటికీ పగటికలే అవుతుందని జోస్యం చెప్పారు.

## యూనిక్ మల్టీ బ్రాండ్ షోరూంను ప్రారంభించిన జి ఎస్ ఆర్ యువ సైనికులు

తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 18 : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో మహమ్మద్ సోను నిర్వహించిన యూనిక్ మల్టీప్ బ్రాండ్ షోరూం ప్రారంభానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఏఎంసీ డైరెక్టర్ సురమల్ల సుభాష్, తలకొండపల్లి టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, కడల్ మండల్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్తికృష్ణ, షో రూమ్ ను ప్రారంభించి యువకులు ముందు స్వయం ఉపాధిని ఎంచుకొని ముందుకు రావాలని వాళ్లు కొనియాడారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు చిమ్మరాల అర్జున్ లిరెడ్డి టిఆర్ఎస్ పార్టీ నాయకులు రూపం వెంకట్ రెడ్డి,ఆమనగల్ టిఆర్ఎస్ యూత్ నాయకులు కొమ్ము ప్రసాద్, జంతుక కిరణ్ క్రైం రిపోర్టర్ కడారి మహేష్ ,జీఎస్అర్ యువ సేన నాయకులు మంకీ శ్రీకాంత్, మణికంఠ,నవీన్,తల్వార్ కర్ణకర్,శంకర్,నిఖిల్ పాల్గొన్నారు.







## మహిళలు స్వశక్తితో ఎదగాలి: ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్ నగర్, అక్టోబర్ 18 వార్త మిర్రర్ ప్రతినిధి: హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలోనీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళ వారం ఏర్పాటుచేసిన ఎన్ ఏ సి శిక్షణా కేంద్రంలో 90 రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు కుట్టు మిషను ఉచితంగా అందజేసిన శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు స్వశక్తితో ఎదగాలి అని అన్నారు... శిక్షణ కేంద్రంలో శిక్షణ తీసుకొని మహిళలు స్వయం ఉపాధి పొందుతున్నారు. ఇప్పటివరకు 200 మందికి కుట్టు మిషన్లు అందజేసినట్లు తెలిపారు.

# 26న కేదారేశ్వర వ్రతం నిర్ణయము ధర్మసందేహానివృత్తి

పరకాల : వార్త మిర్రర్ : పరకాల పరిసర ప్రాంత ప్రజలకు ధర్మసందేహ నివృత్తి చేయాలని ఉద్దేశంతో ప్రముఖ శైవ క్షేత్రము శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం ప్రముఖ శైవాగమ పండితులు బ్రహ్మశ్రీ కోమాళ్ళపల్లి సంపత్ కుమార్ శర్మ ద్వారా కేదారేశ్వర వ్రత నిర్ణయము ధర్మ సందేహం నివృత్తి చేశారు. ఈ సందర్భంగా సంపత్ కుమార్ శర్మ మాట్లాడుతూ. అక్టోబర్ 25 మంగళవారం అమావాస్య దీపావళి అయినందున ఆరోజున సూర్య గ్రహణము సంభవించడం చేత తెలంగాణలోనే ప్రతి ఇంటింటా ఎంతో వైభవంగా నిర్వహించుకునే కేదారేశ్వర వ్రతం అక్టోబర్ 26న బుధవారం రోజున కేదారేశ్వర వ్రతం నిర్వహించుకోవాలని అన్నారు. నూతనముగా అనగా కొత్త నోము ఈ సంవత్సరము ప్రారంభించకూడదు. సమస్త ప్రజలందరూ గమనించి తేదీ 26 నుంచి పాత నోములు ఉన్నవారు. వారి వారి అవకాశమును బట్టి నిర్వహించుకోవాల్సిందిగా ఆలయ అర్చకులు అన్నారు. ఆయనతోపాటు ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు ఉన్నారు.





## టిఆర్ఎస్ ప్రచారం జోరు కూసుకుంట్ల గెలుపు ఖాయం

మునుగోడు.వార్త మిర్రర్ : మునుగోడు మండల పరిధిలోని ఇప్పర్తి కిష్టాపురం గ్రామాలలో ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆయన సతీమణి పెద్ది స్వప్న ఆధ్వర్యంలో మంగళవారం ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు భవనం శ్రీనివాస్ రెడ్డి నెక్కొండ దొనికన సారంగపాణి మూడో వార్డు నెంబర్ ఇరటి రేణుక సైదులురైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు ధోటి తిరుపతయ్య మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు రేపాక శంకర్ నాయకులు దోటి నరసింహ రేవెల్ల నరసింహ బచ్చనగోని లింగస్వామి పాసు శ్రీశైలం ఈరటిమల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# నాలుగేండ్లు యాడబోతివి రాజా!

ఆగిపోతాయని తెలిసి కూడా మీటర్లకు అంగీకరించలేదు. బీజేపీ నేతలు అన్నీ అబద్ధాలే మాట్లాడుతున్నరు, చెప్పుకోవడానికి ఒక్క పథకం కూడా లేదు. ఈ ఝూటా మాటలు నమ్మి మోసపోతే గోసపడుతం. ప్రలోభాలు, డబ్బులకు ఆశ పడొద్దు. తస్మాత్ జాగ్రత్త.



### బీజేపీవి ఝూటా మాటలు

తెలంగాణ వస్తే ఏమొచ్చిందని బండి సంజయ్ అంటున్నరు. తెలంగాణ వస్తే రూ.200 ఉన్న పింఛన్.. రూ.2,016 అయ్యింది. మనిషికి 10 కిలోల బియ్యం ఇచ్చి కడుపు నింపుతున్నం. తండాలను గ్రామపంచాయతీలుగా మార్చినం. గిరిజనులకు రిజర్వేషన్లు వచ్చినయి. మర్రిగూడలో కట్టిన ప్రతి ఒక్క కమ్యూనిటీ హాళ్ల నిర్మాణంలో కేంద్రం వాటా ఉందని బీజేపోళ్లు ఝూటా మాటలు మాట్లాడుతున్నరు. నేను కనుక్కుంటే అసలు మర్రిగూడలో ఒక్క కమ్యూనిటీ హాల్ కూడా లేదు. అన్ని ఫంక్షన్లలో బీజేపీ పైసలు ఉన్నయంటున్నరు. ఆ నాయకులు నోరిప్పితే అన్నీ అబద్ధాలే.

### అభివృద్ధికి మాది జిమ్మేదారి..

మునుగోడు నియోజకవర్గానికి మిషన్ భగీరథ నీళ్లొచ్చినయ్. డబుల్ రోడ్లు అయినయ్. భూముల రేట్లు పెరిగినయి. ఒకప్పుడు కాళ్లు వంకర పోతయని పిల్లను ఇచ్చేందుకు భయపడేటోళ్లు. ఇయ్యాల బ్రహ్మాండంగా కృష్ణాజలాలు పారుతున్నాయి. రిజర్వాయర్ పూర్తయితే ఈ ప్రాంతం పర్యాటక ప్రాంతం అవుతుంది. ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. పొలాలన్నీ సస్యశ్యామలం అవుతాయి. ఇంటింటికి నల్లా నీళ్లు ఇచ్చినట్లు పొలాలకు కృష్ణాజలాలను తీసుకొస్తం. సీపీఎం, సీపీఐ శ్రేణులు బ్రహ్మాండంగా పనిచేస్తున్నారు. రాష్ట్రం రాకముందు, ఇప్పుడు తెలంగాణ ఎట్లా మారిందో మునుగోడు ప్రజలు ఆలోచించాలె. కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలె. మూడో తారీఖుతో ఎన్నికలైపోతయి. ఆ తర్వాత సీఎంగా కేసీఆర్, ఆర్థికమంత్రిగా నేనే ఉంటం. టీఆర్ఎస్‌ను గెలిపిస్తే మునుగోడు అభివృద్ధికి మేం జిమ్మేదారి తీసుకుంటం. అదే రాజగోపాల్‌రెడ్డి గెలిస్తే ఏం జేస్తడు? తిట్టుకుంటూ తిరుగతడు. గెలిపిస్తే గీ పనిచేస్తా అని చెప్పే పరిస్థితి లేదు. రాజగోపాల్‌రెడ్డీ.. భూనిర్వాసితులకు గవర్నమెంట్ ఇవ్వకపోతే సొంత పైసలు ఇస్తానంటివి. నిన్ను నమ్మి శివన్న గూడెం ప్రజలు మోసపోయారు. ముస్లింలను కూడా నమ్మించి మోసం చేసినవ్. నీ అబద్ధపు మాటలు నమ్మే పరిస్థితి ఇకపై లేదు. ఇయ్యాల ఎవరేందో అందరికీ తెలుసు. మేం పనిచేసినం. ఇకముందు కూడా చేస్తమని జిమ్మేదారి ఇస్తున్నం.

### కాంట్రాక్టులకు అమ్ముడుపోవడంతో ఉప ఎన్నిక : జగదీశ్ రెడ్డి

'మునుగోడు ఎన్నికలు ఎందుకు వచ్చాయో అందరూ ఆలోచించాలి. ఎక్కడైనా సచ్చిపోతే ఉపఎన్నిక వస్తుంది. కానీ కాంట్రాక్టుకు రాజగోపాల్‌రెడ్డి అమ్ముడుపోవడంతో మునుగోడులో బైపోల్ వచ్చింది' అని రాష్ట్ర విద్యుత్తుశాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి విమర్శించారు. అభివృద్ధి చేయలేకనే రాజీనామా చేశానని రాజగోపాల్‌రెడ్డి చెబుతున్నారని, నాలుగేండ్లు అభివృద్ధి చేయని వ్యక్తి మళ్లీ గెలిచి ఏంచేస్తారని ప్రశ్నించారు. 18వేల కోట్ల కాంట్రాక్టు డబ్బులను జిల్లా అభివృద్ధికి ఇవ్వాలని, అట్లయితే టీఆర్ఎస్ అభ్యర్థి ఎన్నికల బరి నుంచి తప్పుకుంటారని ఆయన మరోమారు బీజేపీకి సవాల్ చేశారు. ఆ డబ్బుతో నల్లగొండను సస్యశ్యామలం చేస్తామన్నారు.



## కోరుట్ల పట్టణంలోని పార్టీ ఆఫీసులో ఘనంగా జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 18 : కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్ రావు తనయుడు,తెలంగాణ రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్ పుట్టినరోజు వేడుకలు మంగళవారం కోరుట్ల లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కోరుట్ల పట్టణంలోని పార్టీ ఆఫీసులో కేక్ కట్ చేసారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు ,రోగులకు వారానికి సరిపడా పండ్లు ,బ్రెడ్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ చేయిర్మన్ అన్నమ్ లావణ్య అనిల్ ,వైస్ చైర్మన్ గడ్డమీది పవన్, కౌన్సిలర్సు ,టి అర్ ఎస్ నాయకులు ,యూత్ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు



## సమాచార హక్కు చట్టప్రచార అవగాహన సదస్సు

దేవరకొండ అక్టోబర్ 18 వార్త మిర్రర్ : సమాచార హక్కు చట్టం ప్రచార సమితి సభ్యులు మంగళవారం నాడు నల్లగొండలో రాష్ట్ర అవగాహన సదస్సు సమావేశం ఏర్పాటు చేశారు.. ఈ సమావేశంలో సమాచార హక్కు చట్టం ప్రచార సమితి రాష్ట్ర అవగాహన సదస్సు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో వచ్చేనెల 10/11/2022 రోజున జరపనున్నారనీ ఆయన తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు ఏర్పుల శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాట్రావత్ రాజు నాయక్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొర్ర కిషన్ నాయక్,రాష్ట్ర కోశాధికారి ఈరాపట్నం యాదగిరి,నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి వింజమూరు సత్యనారాయణ, నల్గొండ జిల్లా ప్రచార కార్యదర్శి రవికాంత్ నాయక్ పాల్గొన్నారు.




## ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి: ఎస్సై శ్రీకాంత్ రెడ్డి

రేగొండ : వార్త మిర్రర్ : రేగొండ మండలంలోని ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఎంతగానో అవసరమని నేరాల నియంత్రణ కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని రేగొండ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం రేగొండ మండలంలోని పొనగల్లు గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా. ఎస్సై మాట్లాడుతూ. సీసీ కెమెరాలు ప్రతి గ్రామంలో తప్పనిసరి ఉండాలన్నారు. దొంగతనాలు పెరుగుతున్నాయని, దొంగలను అడ్డుకోవడం కోసం సీసీ కెమెరాలు పని తీరు మెరుగ్గా ఉంటుందని, చిన్నపిల్లల కిడ్నాప్, ఆ సాంఘిక కార్యకలాపాలను అడ్డుకోవడం కోసం నిఘనేత్రంలు ఉపయోగపడతాయన్నారు. పొనగల్లు గ్రామ మారుమూల ప్రాంతంలో ఉంది కనుక గ్రామానికి చెందిన యువత, గ్రామ పెద్దలు సర్పంచ్ ఆధ్వర్యంలో ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ముందుగా ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తన వంతుగా రూ. 2000 వేల రూపాయలు విరాళంగా గ్రామ సర్పంచ్ భాస్కర్ కు అందించారు.



## భారత్ జోడో యాత్రలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు

దేవరకొండ అక్టోబర్ 18 వార్త మిర్రర్ : భారత్ జోడో కార్యక్రమంలో భాగంగా మన భావి భారత ప్రధాని తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ పుత్రుడు రాహూల్ గాంధీ కన్యాకుమారి నుండి చేపడుతున్న మహా పాదయాత్రకు మద్దతుగా మంగళవారం నాడు ఆంధ్రప్రదేశ్ లోకి అడుగుపెడుతున్న శుభసందర్భంగా వారికి తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డి ఆధ్వర్యంలో మహా పాదయాత్రలో యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కేతావత్ శ్రీధర్ నాయక్ పాల్గొన్నారు. నేషనల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బివి శ్రీనివాస్ తో, యువజన కాంగ్రెస్ తెలంగాణ ఇంచార్జీ రమేష్ బాబు, ఆంధ్ర ప్రదేశ్ ఇంచార్జీ సాగరిక, తెలంగాణ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాజీవ్ రెడ్డి తో యువత కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు..

## చందంపేట మండలంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

చందంపేట అక్టోబర్ 18 వార్త మిర్రర్ : చందంపేట మండలంలోని తెల్దేవర్ పల్లి కంబాలపల్లి సబ్ స్టేషన్ లకి బుధవారం నాడు ఉదయం 7:00గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు గుంటుపల్లి సబ్స్టేషన్లో 132/3 కెవి మరమ్మత్తు పనులు జరుగుతున్నాయి కాబట్టి విద్యుత్ అంతరాయం కలుగుతుందని చందంపేట ఏఈ తెలిపారు. మండల ప్రజలు విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన తెలిపారు.